విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 04,ఏప్రిల్ 2023

నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, ఇళ్ల నిర్మాణం ఎక్కడ...?

విశాలాంధ్ర - నంద్యాల : రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నంద్యాల జిల్లాలోని రైతునగరం సచివాలయాల ఎదుట ధర్నా నిర్వహించి సెక్రెటరీకి వినతి పత్రం అందజేయడం జరిగిందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సుబ్బరాయుడు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు నవరత్నాల్లో భాగంగా ఇల్లు లేని ప్రతి నిరుపేదకు ఇంటి స్థలం ఇచ్చి నిర్మాణం చేస్తామని చెప్పి సమయం పూర్తి కావస్తున్నా వారికి ఇచ్చిన ఇంటి పట్టాలు వారికి స్వాధీనం చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ప్రభుత్వంపై మండిపడ్డారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలను గుర్తించి వారికి ఇచ్చిన ఇంటి స్థలాల్లో ప్రభుత్వం వెంటనే పక్కా గృహాలు మంజూరు చేసి ప్రతి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇస్తూ, కంకర, సిమెంట్, ఇసుక, స్టీలు ప్రభుత్వం లబ్ధిదారులకు సరఫరా చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నంద్యాల రూరల్ కార్యదర్శి భాష, నాయకులు బాలరాజు, రమేష్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, మాబునిసా, షేక్ ఫరీదా, జిలాన్ భాష పాల్గొన్నారు.

విశాలాంధ్ర - పాములపాడు : రాష్ట్రంలో జగనన్న కాలనీలో పేరుతో ప్రభుత్వం పేదలకు ఇళ్ళను కట్టించడంలో ఇవ్వడంలో జాప్యం చేస్తుందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ప్రతాప్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం పిలుపుమేరకు సోమవారం మండల పరిధిలోని భానకచర్ల గ్రామంలో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ప్రతాప్ ఆధ్వర్యంలో గ్రామంలోని సచివాలయం దగ్గర ధర్నా నిర్వహించారు. వ్యవసాయ కార్మిక నాయకులు ఏసేపు కాటం శ్రీను కార్మికులు పాల్గొన్నారు.

చేనేతల దీక్షకు మద్దతు

- చేతివృత్తి దారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామాంజనేయులు

విశాలాంధ్ర - నంద్యాల : చేనేత కార్మికులకు తగిన భరోసా కోసం 3, 4 తేదీలలో ధర్మవరంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో 36 గంటల దీక్షకు చేతివృత్తిదారుల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామాంజనేయులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో ఉన్న జాతీయ చేనేత బోర్డును కూడా రద్దుచేసి చేనేత రంగంపై జీఎస్టీ విధించడంతో మరింత దెబ్బ పడిందని, చేనేత పరిశ్రమ మరింత సంక్షోభంలో పడడానికి మరో ప్రధాన కారణం చేనేతలకు 11 రకాల రిజర్వేషన్ చట్టం అమలు చేయకపోవడం వల్ల పవర్ లూమ్స్, మిల్లుల ద్వారా పెద్ద ఎత్తున వస్త్రాల తయారీలో చొరబడడం వల్ల చేనేత రంగం పూర్తిగా సంక్షేమంలో పడిందన్నారు. నేసిన బట్టల అమ్మకం లేదని, చేనేత వస్త్రాల తయారీకి ప్రసిద్ధిగాంచిన ధర్మవరంలో చేనేత కార్మికులపై తీవ్ర ప్రభావం పడిందన్నారు. అందుకే ధర్మవరంలో ఏడు డిమాండ్స్ పై ప్రధానంగా చేనేత రంగంలో ఉన్న 11 రకాల రిజర్వేషన్ చట్టం అమలు చేయాలని, మరమగ్గాలను అడ్డుకోవాలని, చేనేత కార్మికులకు సిల్క్ రాయితీ పునరుద్ధించాలని చేనేత రంగంపై జీఎస్టీ ఎత్తివేయాలని, ధర్మవరంలో మెగా చేనేత క్లస్టర్ను ఏర్పాటు చేయాలని ఆత్మహత్యలు చేసుకున్న చేనేత కార్మికులకు ఐదు లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆ సమస్యలను పరిష్కరించాలని చేతివృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

తహసిల్దార్‌గా కే.శ్రీనివాస్ గౌడ్

విశాలాంధ్ర - బనగానపల్లె : బనగానపల్లె నూతన తహశీల్దారు గా కె.శ్రీనివాసులు గౌడ్ సోమవారం భాద్యతలు చేపట్టడం జరిగినది. ఈయన ఇదివరకు ఉమ్మడి అనంతపురం జిల్లా, కదిరి డివిజన్, తలుపుల మండల తహశీల్దార్ గా విధులు నిర్వహిస్తూ బనగానపల్లెకు రావడం జరిగినది. ఈ సందర్భంగా ఆర్ ఐ రాఘవేంద్ర, వీఆర్వో సంఘం అధ్యక్షుడు సురేష్ రెడ్డి , వీఆర్వోలు ఎమ్మార్వో శ్రీనివాస్ గౌడ్‌ను సన్మానించడం జరిగింది.

అంబేద్కర్ జయంతిని ప్రభుత్వమే నిర్వహించాలి

విశాలాంధ్ర - నంద్యాల రూరల్ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132 జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని నంద్యాల పార్లమెంట్ మాల మహానాడు నాయకుడు ఇల్లూరి. భూపాల్, డివిజన్ నాయకులు దేవదత్తు లు పేర్కొన్నారు. సోమవారం స్థానిక కార్యాలయంలో ప్రజా సంఘాల నాయకులతో కలసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ నాయకులైన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఈనెల 14న ప్రభుత్వ లాంఛనాలతో అధికారికంగా ఉత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయం నందు సాంఘిక సంక్షేమ అధికారిని సంప్రదించారు.కాగా 132 జయంతి ఉత్సవ వేడుకలను రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత గా తీసుకొని నిర్వహించాలన్నారు. మీ వంతు బాధ్యతగా కృషి చేయాలని ఆమెను కోరారు. సాంఘిక సంక్షేమ అధికారి మాట్లాడుతూ తప్పనిసరిగా ఈ విషయం గురించి పై అధికారులకు సమాచారం తెలియజేసి ,ప్రభుత్వ లాంఛనాలతో జరిపించేందుకు కృషి చేస్తామని ప్రజాసంఘాల నాయకులకు ఆమె హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో చంద్రపాల్, జాకోబు, రాజు పాల్గొన్నారు.

ఐఐటి, నీట్ కోచింగ్ ప్రారంభం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని కెవి సుబ్బారెడ్డి జూనియర్ కళాశాలలో ఐఐటి, నీట్, జెఈఈ మెయిన్స్ కోచింగ్ ప్రారంభమైందని ప్రిన్సిపల్ మల్లేశ్వర రెడ్డి తెలిపారు. స్థానిక కళాశాలలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఐఐటి, నీట్, ఎంసెట్, జేఈఈ మెయిన్స్ కోచింగ్ లకు ఆళ్లగడ్డ ప్రాంత విద్యార్థిని, విద్యార్థులు సుదూర ప్రాంతాలకు వెళ్ళవలసి వచ్చేదని విద్యార్థిని, విద్యార్థుల కోసం చెన్నై మ్యాక్స్ స్పీడ్ తో ఒప్పందం కుదుర్చుకొని తమ కళాశాలలో క్లాసులు నిర్వహిస్తున్నామన్నారు. ఐఐటి, నీట్, ఎంసెట్, జేఈఈ మెయిన్స్ కు 41 రోజులపాటు అనుభవజ్ఞులైన అధ్యాపకులచే విద్యార్థిని, విద్యార్థులకు నామమాత్రపు ఫీజుతో శిక్షణ ఇవ్వబడుతున్నదన్నారు. ఆళ్లగడ్డ పరిసర ప్రాంత విద్యార్థిని, విద్యార్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మ్యాక్స్ స్పీడ్ ప్రతినిధులు అశోక్, అధ్యాపకులు వెంకటస్వామి, హరికృష్ణ, రామకృష్ణ, మహేష్ తదితరులు ఉన్నారు.

జగన్ పాలనలో ఇబ్బంది పడుతున్న ప్రజలు

విశాలాంధ్ర - వెలుగోడు : జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చ లేదని , మద్యపాన నిషేధమని చెప్పి , ప్రజలతో మద్యం త్రాగించడం పెంచి దోపిడీ చేస్తున్నారని , నిత్యావసర ధరలు , విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై బాదుడు పెంచారని మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజ శేఖర రెడ్డి అన్నారు. వెలుగోడు జమ్మి నగర్ లో ఇదేం ఖర్మ కార్యక్రమం సోమవారం సాయంత్రం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజల్లో టీడీపీ పట్ల ఆదరణ తగ్గలేదని , బుడ్డా ను ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కలాం , హిదాయత్ అలీఖాన్ , శేషి రెడ్డి , ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

మిర్చి యార్డులో అవినీతికి తావు లేదు

విశాలాంధ్ర - నంద్యాల రూరల్ : గత నెల మార్చి రెండవ తేదీన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా కేంద్రంలో మార్కెట్ యార్డ్ నందు ఏర్పాటు చేసిన మిర్చి యార్డునందు ఎటువంటి అవినీతి అక్రమాలకు తావు లేదని మార్కెట్ యార్డ్ చైర్మన్ మహేశ్వర్ రెడ్డి వెల్లడించారు. సోమవారం నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ రైతులతో కలిసి యార్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మిర్చి రైతులతో మాట్లాడుతూ అవినీతికి అక్రమాలకు తావులేదని పేర్కొన్నారు. అందువల్ల మీకు తూకాల పరంగా గాని, మిర్చి ధరవల్ల గాని అనుమానం వచ్చిన తమ దృష్టికి తేవాలని రైతులకు సూచించారు. ముఖ్యంగా నంద్యాల కర్నూలు ఉమ్మడి జిల్లాలలోని రైతులు పండించిన మిర్చి దిగుబడులను అమ్ముకోవడానికి ఇబ్బందులు పడేవారన్నారు .ప్రస్తుతం నంద్యాలలో ఏర్పాటు చేయడం వల్ల రైతులకు సౌకర్యంగా ఉందన్నారు. అలాగే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని అమ్మ పోవడానికి వచ్చిన రైతులకు యార్డ్ నందు నిరంతరం త్రాగునీరు వసతి కల్పించాలని అధికారులకు తెలపారు. మిరప పంటను గిట్టుబాటు ధర వచ్చేంతవరకు ప్రస్తుతం యార్డులోనున్న7 ఏసి మిర్చి గోడన్లలో పంటను ఏర్పాటు చేసుకోవచ్చు అన్నారు. యార్డు ఏర్పాటుకు కృషి చేసిన ఎమ్మెల్యే రవిచంద్ర కిషోర్ రెడ్డిని రైతులు ఎన్నడు మర్చిపోరన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని రైతులకు తెలియజేశారు. ఈయన వెంటమార్కెట్ యార్డ్ సెక్రెటరీ శేసిరెడ్డి, శ్రీనివాసులు మిర్చి రైతులు, ట్రేడర్లు పాల్గొన్నారు.

రైతులకు నవధాన్యాల కిట్ల పంపిణీ

విశాలాంధ్ర - పాణ్యం : మండల కేంద్రంలోని మహిళా మండల సమాఖ్య ఆఫీసు లో ప్రకృతి వ్యవసాయ రీజినల్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ నరేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో లో నవధాన్యాల కిట్స్ తయారీ మరియు నవధాన్యాల సాగు పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు,అడిషనల్ సలాం,వెలుగు ప్రసాద్, మాస్టర్ ట్రైనర్ విజయభాస్కర్,యూనిట్ ఇంచార్జిలు నాగరాజు,పుల్లయ్య,కలిముల్లా షాఖాద్రి, సిసింద్రీ,శివకుమార్ ఆచారి,మహేష్బాబు,ప్రకాశం పాల్గొనడం జరిగింది.

డబ్బిస్తే అంతా ఓకే ... మైనర్ ఇరిగేషన్ అధికారులు

- మద్దిగుండం చెరువు మట్టిని బొక్కేస్తున్నారు
- నిబంధనలకు విరుద్ధంగా మట్టి తవ్వకాలు
- రాజకీయ పార్టీ నేతల అండదండలతోనే
- పెట్రేగిపోతున్న మట్టి మాఫియా

విశాలాంధ్ర -మిడుతూరు : నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజవర్గంలోని మిడుతూరు మండల వ్యాప్తంగా అక్రమ మట్టి తవ్వకాలు యదేచ్ఛగా సాగుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరుగుతున్న సంబంధిత అధికారుల పర్యవేక్షణ కొరవడింది. ఈ అక్రమ తవ్వకాల వెనుక రాజకీయ పార్టీ నేతల అండదండలు ఉన్నాయని వారి కనుసన్నుల్లోనే మట్టి మాఫియా పెట్రాగిపోతుందని బహిరంగంగానే పలువురు విమర్శిస్తున్నారు. మండల పరిధిలోని సుంకేసుల, జలకనూరు గ్రామాల పరిధిలో గల మద్దిగుండం చెరువు లో మట్టి తవ్వకాలు జరుగుతున్న పట్టించుకునే వారు లేరు. అధికారులు మామూళ్ల మత్తులో మునిగి తేలడంతో మట్టి మాఫియా ఆగడాలకు హద్దు లేకుండా పోయింది. మైనర్ ఇరిగేషన్ అధికారులు స్పందించి మట్టి తవ్వకాలను అడ్డుకోవాలని పలువురు కోరుతున్నారు. అక్రమ మట్టి తవ్వకాలకు అడ్డు లేకుండా పోయింది. మండల పరిధిలోని సుంకేసుల ,జలకనూరు , కాజీపేట ,చింతలపల్లె లోని మద్దిగుండం చెరువులోనూ ఈ మట్టి తవ్వకాలు సాగుతున్నాయి. పంట పొలాల మేరక పేరుతో మధ్య దళారులు మట్టిని తరలిస్తున్నారు. చెరువులో అధికారుల నుండి అనుమతులు తీసుకున్నప్పటికీ నిబంధనలేవీ పాటించకుండా నిబంధనలకు విరుద్ధంగా మట్టి తవ్వకాలకు అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు. ప్రభుత్వానికి చెల్లించేది క్యూబిక్ మీటర్కు ఒక రూపాయి నామ మాత్రం చెల్లించి ఇదే మట్టిని 4000నుండి 5000 వరకు అమ్ముకుంటూ అక్రమార్జనకు తెరతీస్తున్నారు. మరోపక్క రాజకీయపరమైన అండ దండలు ఉండడంతో ఈ మట్టి మాఫియా పెట్రేగిపోతుంది. మట్టిని సరఫరా చేస్తున్నా మట్టి మాఫియా అక్రమర్జున కు ఈ మట్టిని సాధనంగా వాడుకుంటారు. తహశీల్దార్ కార్యాలయంలో నామమాత్రంగా పరిమిషన్ తీసుకుని మైనర్ ఇరిగేషన్ అధికారులను సంప్రదించి కొందరు నాయకులు మాత్రమే మట్టి పర్మిషన్ మంజూరు చేసుకుని మట్టి పరిమిషన్ అప్లై చేసుకున్న వారికి రాకుండా అడ్డుపడి వారిని ఆసరాగా తీసుకుని రైతులకు పొలాలకు మాత్రమే అక్రమంగా అమ్ముతూ ఒక్కొక్కరు లక్షల్లో ఆదాయం సమకూర్చుకుంటున్నారు. అక్కడే ఉండి లస్కర్ దళారులు అధికారులు కుమ్మక్కై డబ్బులు ఇస్తే అంతా ఓకే అంటూ మైనర్ ఇరిగేషన్ అధికారులు నిమ్మకు నేరెత్తినట్లు వ్యవహరించడం గమనార్హం. కొంతమంది అనుమతులు తీసుకొని మరి కొంతమంది అనుమతులు లేకుండా ఈ అక్రమాలకు పాల్పడుతున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు నిజమైన రైతులు కోరుతున్నారు.

ఏసీబీకి పట్టుబడ్డ ఎలక్ట్రికల్ ఏఈ

విశాలాంధ్ర - పాములపాడు : విద్యుత్ కనెక్షన్ కోసం రైతుల నుండి లంచం తీసుకుంటూ ఏసీబీకి దొరికిన ఎలక్ట్రికల్ ఏఈ సంఘటన ఆత్మకూరు గీతా భవన్ హోటల్ దగ్గర చోటుచేసుకుంది, ఏసీబీ డీఎస్పి శివన్నారాయణ స్వామి వివరాల మేరకు పాములపాడు మండలం విద్యుత్ శాఖ చెందిన ఏపీఎస్పీడీసీఎల్ ఏఈ వేణుగోపాలరావు భానుముక్కల గ్రామానికి చెందిన ఆర్ బాలేశ్వరయ్య అతని కుమారుడు భరత్ కుమార్, ఎన్ వెంకట్రాముడు మరియు ముగ్గురు రైతులకు సంబంధించి పొలాలకు బోరు మరియు బావుల కు విద్యుత్ కనెక్షన్ ఇవ్వడానికి 70000 లంచం అడిగాడు ఒప్పందంలో భాగంగా బాలేశ్వరయ్య నుంచి గతంలో రెండుసార్లు పదివేల ప్రకారం ఏఈ వేణుగోపాలస్వామి డబ్బులు తీసుకున్నాడని మిగిలిన 50,000 ఇస్తేనే విత్ కనెక్షన్ ఇస్తానని తెలుపగా బాలీశ్వరయ్య తన కొడుకు భరత్ కుమార్ ను వెంకట్ రాముడు ను పిలిచి 50000 ఇస్తేనే విద్యుత్ కనెక్షన్ ఇస్తానని ఏఈ తెలిపాడని వారికి తెలిపారు వారు అంత డబ్బు కట్టలేక ఈ విషయం ఏసిబి వారికి సమాచారమిచ్చారు ఎసిబి డిఎస్పి శివ నారాయణ స్వామి రైతులతో మాట్లాడి 50,000 ఇస్తామనీ తెలపండి మేము వచ్చి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుంటామని రైతులకు తెలిపారు, రైతులు ఏఈ వేణుగోపాల్ స్వామికి 50,000 ఇస్తామని తెలుపగా సోమవారం ఆత్మకూరులోని గీతా భవన్ హోటల్ దగ్గరికి డబ్బు తీసుకురండి నేను జమ్ములయ్య అనే వ్యక్తిని పంపిస్తాను అతనికి డబ్బు ఇవ్వండి అని ఏఈ వేణుగోపాలస్వామి రైతులకు తెలిపాడనీ అదే ప్రకారం రైతులు బాలిస్వరయ్య కు 50,000 రూపాయలు ఇచ్చి ఆత్మకూరు గీతా భవన్ హోటల్ దగ్గర మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో ఏఈ పంపించిన జమ్ములయ్యకు డబ్బులు ఇస్తుండగా ఏసీబీ డీఎస్పీ శివ నారాయణ స్వామి తన బృందంతో వచ్చి రెడ్ హ్యాండెడ్ గా జమ్ములయ్యను పట్టుకొని తర్వాత ఏఈ వేణుగోపాల కు అదుపులోనికి తీసుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రాయలసీమకు అన్యాయం చేస్తే ఉద్యమం తప్పదు

- 24న కర్నూల్ లో నిరసన దీక్షలు
- తీగల వంతెన వద్దు బ్రిడ్జి కం బ్యారేజి నిర్మించండి
- రాయలసీమ స్టీరింగ్ కమిటీ చైర్మన్ బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర - నంద్యాల : రాయలసీమకు అన్యాయం చేస్తే ఉద్యమాలు తప్పవని రాయలసీమ స్టీరింగ్ కమిటీ చైర్మన్ బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి హెచ్చరించారు. నంద్యాలలో నాలుగు జిల్లాల స్టీరింగ్ కమిటీ నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాగునీటి సమస్యను పరిష్కరించడంలో నేతలు విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయలసీమలో ఐరన్ ఓర్, సున్నపు గనులు, బంగారు గనులు, వర్షాలు వస్తే వజ్రాలు, అటవీ సంపద, ఎర్ర చందనం అన్ని పుష్కలంగా దొరుకుతున్నాయని, కానీ నిరుద్యోగ సమస్యలు, రైతుల ఆత్మహత్యలు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తీగల వంతెన ఏర్పాటు చేసి రైతుల గొంతులకు ఉరి వేస్తారా అని ప్రశ్నించారు. రాయలసీమ రైతులను దృష్టిలో పెట్టుకొని

బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మించాలని డిమాండ్ చేశారు. 24 న కర్నూల్ ఎస్టీబిసి గ్రౌండ్ లో నిరసన దీక్షలు చేపడుతున్నామని అందరూ సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో కామినేని వేణుగోపాల్ రెడ్డి, సీనియర్ న్యాయవాది తాతిరెడ్డి తులసిరెడ్డి, కేంద్ర అవార్డ్ గ్రహీత బండి నారాయణ స్వామి, నవీన్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, పోతుకూరి శ్రీకాంత్ నాయుడు, డాక్టర్ రామాంజనేయులు, ఉమ్మి సలీమ్, మాజీ కౌన్సిలర్ చింతల సుబ్బారాయుడు, న్యాయవాది బలస్వామి పాల్గొన్నారు.

ప్రశాంతంగా 'పది' పరీక్షలు

విశాలాంధ్ర - నంద్యాల : పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్, మాస్ కాపీయింగ్ ఇతర అవకతవకలు జరగకుండా పటిష్టంగా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సామూన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం నంద్యాల పట్టణంలోని గురురాజా ఇంగ్లీషు మీడియం స్కూల్, గుడ్ షెఫర్డ్ ఇంగ్లీషు మీడియం, సెయింట్ జోసఫ్, హోలీ క్రాస్ పాఠశాలల్లో జరుగుతున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షా కేంద్రాలను జిల్లా ఎస్పి కె. రఘువీర్ రెడ్డి తో కలిసి కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాల్లోకి కాలుక్యులేటర్లు, మొబైల్ ఫోన్లు, ఏ ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించరాదన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద త్రాగునీరు,విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. పదవ తరగతి పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, అవకతవకలు జరగకుండ ముందస్తు జాగ్రత్తలు కలెక్టర్ ఆదేశించారు.

విశాలాంధ్ర - బనగానపల్లె : సోమవారం ప్రారంభమైన పదవ తరగతి పరీక్షల్లో బనగానపల్లె మండల వ్యాప్తంగా 1413 విద్యార్థులకు గాను 14 మంది ఆబ్సెంట్ అయినట్టు ఎంఈఓ కార్యాలయం తెలిపింది.

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని సెయింట్ ఆన్స్ పాఠశాలలో రెండు సెంటర్లు, అలాగే బాలుర ఉన్నత, బాలికల ఉన్నత పాఠశాల, ప్రజ్ఞ ఏవిఆర్, రాఘవేంద్ర ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 1347 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 1324 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. పట్టణంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను కట్టుదిట్టమైన వాతావరణంలో నిర్వహిస్తున్నట్లు ఆళ్లగడ్డ టౌన్ సిఐ జీవన్ గంగానాథ్ బాబు తెలిపారు.సోమవారం ఆయన పట్టణంలోని పరీక్ష కేంద్రాలను తనిఖీ నిర్వహించారు.పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ ను విధించినట్లు సిఐ జీవన్ గంగానాథ్ బాబు తెలిపారు.

విశాలాంధ్ర- ఉయ్యాలవాడ: మండల కేంద్రమైన ఉయ్యాలవాడలో సోమవారం నిర్వహించిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. మొదటిరోజు తెలుగు పరీక్షకు 353 మంది విద్యార్థులు హాజరు కాగా, ముగ్గురు విద్యార్థులు గైర్హాజరయ్యారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 175 మంది విద్యార్థులకు 175 మంది విద్యార్థులు హాజరుకాగా, ఏపీ మోడల్ స్కూల్ పరీక్షా కేంద్రంలో 181 మంది విద్యార్థులకు 178 మంది విద్యార్థులు హాజరై పరీక్షలు రాసినట్లు చీఫ్ సూపర్వైజర్లు నూర్జహాన్, వెంకట శకుంతలలు తెలిపారు.

విశాలాంధ్ర - వెలుగోడు : పదో తరగతి పరీక్షా కేంద్రాలను సోమవారం డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాసులు, ఎస్.ఐ జగన్ మోహన్ పరిశీలించారు. వెలుగోడు మండలం లో 680 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాస్తున్నారు. వీరికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మెడల్ స్కూల్, డి పాల్ స్కూల్ లను పరీక్షా కేంద్రాలు గా ఏర్పాటు చేశారు. మోడల్ హైస్కూల్ లో 239 మంది విద్యార్థులకు గాను, 236 మంది పరీక్ష వ్రాసారు. డిపాల్ పరీక్షా కేంద్రంలో 244 మందికి, 244 మంది పరీక్ష వ్రాసారు. జిల్లా పరిషత్ హైస్కూల్లో 197 మందివిద్యార్థుల కు గాను 196 మంది పరీక్ష వ్రాసారని ఎం.ఇ.ఓ బ్రహ్మం నాయక్ తెలిపారు. కార్యక్రమంలో విఆర్వో చక్రధర్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర - గడివేముల : మండలంలోని రెండు పరీక్ష కేంద్రాలలో పదవ తరగతి పరీక్షలు నిర్వహించారు. ఆదర్శ పాఠశాల నందు 197మంది గాను ఇద్దరు గైహాజరై 195 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షకు హాజరైనారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు 176 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరైనారు. పదవ తరగతి పరీక్ష కేంద్రాలలో వద్ద 144సెక్షన్ ఏర్పాటు చేశారు. తెలుగు పరీక్ష రోజున ఫ్లైయింగ్ స్క్వాడ్ రఘు రామిరెడ్డి మండలంలోని రెండు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు.

విశాలాంధ్ర - చాగలమర్రి : పట్టణంలో పది పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. పట్టణంలోని జడ్పీ బాలుర, బాలికల, సెయింట్అన్స్ ఉన్నత పాఠశాలలోని పరీక్షా కేంద్రాల్లో మొత్తం 740 మంది విద్యార్థులకు గాను తొలి రోజు 7 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎవరూ కూడా కాపీలు, జిరాక్సు కాగితాలు వేయకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల్లో ఆయా కేంద్రాల చీఫ్ లు, డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలి

విశాలాంధ్ర - నంద్యాల : మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా ఉపాధ్యాయ పీఈటి పోస్టులను భర్తీ చేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర పిలుపులో భాగంగా నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతికి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రణత్ యాదవ్, జి.నాగరాముడు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుండి డీఎస్సీ నోటిఫికేషన్ రాకపోవడం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది బిఈడి, టిటిసి చదివిన నిరుద్యోగ యువకులు తీవ్రంగా నష్టపోతున్నారని అందువలన తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రం ప్రభుత్వం నాడు నేడు పేర్లతో కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతున్న నేపథ్యంలో మెరుగైన విద్యను అందించాలంటే ఉపాధ్యాయ పిఈటి భర్తీ చేయడం ద్వారానే విద్యార్థులకు మెరుగైన విద్యను అందించవచ్చని పేర్కొన్నారు.

పాదయాత్రను విజవంతం చేయండి

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువ గళం పాదయాత్ర ఉమ్మడి కర్నూలు జిల్లాలోకి ప్రవేశించనున్న నేపథ్యంలో సోమవారం కర్నూలు నగరంలోని మౌర్య ఇన్ హోటల్ లో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి హాజరై నారా లోకేష్ యువ గళం పాదయాత్ర గురించి చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు, పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో ఆరోగ్యం పదిలం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : అధిక పోషక విలువలు గల చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం పదిలంగా ఉంటుందని అంగన్వాడి టీచర్లు శైలజ, పెద్దక్క, శాంతమ్మలు తెలిపారు.అంతర్జాతీయ చిరుధాన్యాల మహోత్సవ ము పురస్కరించుకుని ఈనెల 20 నుండి ఏప్రిల్ 3వ తేదీ వరకు జరుగు పౌష్టికాహార పక్షోత్సవాల (పోషన్ పక్వాడ్) సందర్భంగా ముగింపు రోజు అయిన సోమవారం కార్యక్రమం నిర్వహించారు. సిడిపిఓ, సూపర్వైజర్ ఆదేశాల మేరకు గర్భవతులు, బాలింతలతో పాటు ఆరు నెలల నుంచి మూడు సంవత్సరాల లోపు చిన్నారుల తల్లిదండ్రులను పిలిపించి వారికి చిరుధాన్యాలు, బాలామృతం మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వెల్ బేబీ షో కార్యక్రమాన్ని నిర్వహించి బహుమతులను ప్రధానం చేశారు. ఆయా దనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలి

విశాలాంధ్ర - పాణ్యం : జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శులపై ఉందని సర్పంచ్ మేకల పల్లవి అన్నారు. జగనన్నస్వచ్ఛ సంకల్పం పై శిక్షణ కార్యక్రమాన్ని మండల కేంద్రంలో అన్ని గ్రామ పంచాయతీలకు జగనన్న సంకల్పం పై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని సర్పంచ్ మేకల పల్లవి ముఖ్య అతిథిగా, మేజర్ పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అనురాధ ఆధ్వర్యంలో నిర్వహించారు.గ్రామ పంచాయతీలు పరిశుభ్రంగా గ్రామంలో ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని కార్యక్రమాన్ని పరిసోర్స్ పర్సన్ గా నాగేంద్ర నాయక్ మరియు ఫెసిలిటేటర్ గా గోపాలు పాల్గొనడం జరిగింది. వివిధ గ్రామాల నుంచి సర్పంచులు ఉపసర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు అగ్రికల్చర్ అసిస్టెంట్లు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు వెటర్నరీ అసిస్టెంట్లు మరియు హార్టికల్చర్లు అసిస్టెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లోని హరిత రాయబారులు పాల్గొని కార్యక్రమాన్ని జయంతం చేయడం జరిగింది.

ఆర్టీసీ బస్టాండ్ లో చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర - బనగానపల్లె: బనగానపల్లె వాసవి క్లబ్,వాసవి వనితా క్లబ్ ల ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ లో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని బనగానపల్లె ఆర్టిసి బస్టాండ్ నుంచి ఇతర ప్రాంతాలకు రాకపోకలు సాగించే ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటుచేసినట్లు చలివేంద్రాన్ని ప్రారంభించిన ఆర్టీసీ డిఎం రవి కిషోర్ అన్నారు. వేసవికాలంలో ఆర్టీసీ బస్టాండ్ నుంచి రాకపోకలు సాగించే ప్రయాణికులకు దాహార్తి తీర్చేందుకు తాము కోరిన వెంటనే వాసవి క్లబ్,వనితా క్లబ్ వారు ముందుకు వచ్చి చలివేంద్రం ఏర్పాటు చేయడం నిజంగా అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు ,ఆర్యవైశ్య ప్రముఖులు దమ్మాల వెంకటసుబ్బయ్య, టంగుటూరు శ్రీనివాసులు, గుండా శ్రీనివాసులు,గుండా రవికుమార్, బచ్చు రమేష్ , చక్రపాణి, సత్యం, పశువుల విద్యాసాగర్ తాల్లాంకి సుబ్రమణ్యం మహిళా సభ్యులు గుండా వసంత,వంకదారి స్వర్ణలత,ఆపర్ణ,శివజ్యోతిలు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, YAMASANI SAVITHRI (Old Name) W/o YAMASANI RUPENDRANATH REDDY, Plot No.9, Nandi Fortunes, near Sugal Metta, Opp. Shiva Gardens, Kottala, Nandyal - 518502, Nandyal Dist. A. P., hereby state that I have changed my name from YAMASANI SAVITHRI (Old Name) to **VADDU SAVITHRI** (New Name) and known as **VADDU SAVITHRI.**

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 04, ఏప్రిల్ 2023

ప్రజాస్వామ్య దేశంలో మోడీ విధానాలు ప్రమాదకరం

విశాలాంధ్ర - పత్తికొండ : ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య అన్నారు. సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వం అకారణంగా రద్దు చేయడాన్ని వ్యతిరేకిస్తూ కర్నూలు జిల్లా పత్తికొండలోని కన్యకా పరమేశ్వర కళ్యాణ మండపంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు గురుదాస్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య, తెదేపా బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి రామానాయుడు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి క్రాంతి నాయుడు, వైసీపీ మండల కన్వీనర్ కారం నాగరాజు, సీపీఐ మండల కార్యదర్శి డి రాజా సాహెబ్, సిపిఎం సీనియర్ నాయకులు దస్తగిరి, జనసేన నియోజకవర్గ ఇన్చార్జి రాజశేఖర్‌లు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని, కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ నరేంద్ర మోడీ తప్పులను ఎత్తి చూపినందుకు రెండు సంవత్సరాలు జైలు శిక్ష విధించి, ఆగమేఘాల మీద పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయడాన్ని ముక్తకంఠంతో వ్యతిరేకిం చారు. భారతదేశం లౌకిక రాజ్యం అని, బిజెపి పాలనలో కులాల మధ్య మతాల మధ్య చిచ్చులు పెడుతూ, మేధావులు, కవులు, దళితులపై దాడులు పెట్రేగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య దేశంలో మోడీ విధానాలు ప్రమాదకరంగా ఉన్నాయని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే వారిపై ఈడి, సిబిఐ పేరుతో వేధింపులకు గురి చేస్తున్నారని విమర్శించారు.ఎంతో చరిత్ర కలిగిన గాంధీ కుటుంబం పై కక్ష్య సాధింపు తో నే రాహుల్ గాంధీ పై అనర్హత వేటు వేయడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. రాజకీయాలకతీతంగా ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. ఈ సమావేశంలో సీపీఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా సమితి సభ్యులు తిమ్మయ్య, తెదేపా నాయకులు అశోక్ కుమార్, గుడిసె నరసింహులు, వైసిపి నాయకులు సోమశేఖర్, సీపీఐ ప్రజాసంఘాల నాయకులు కారుమంచి, పెద్ద వీరన్న, కారన్న, నెట్టి కంటయ్య, జొహరాపురం కాశి, భక్షాల వీరన్న, మాదన్న, రవి తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు అండగా ఉంటాం

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : జగన్నాథగట్టులోని జర్నలిస్టుల స్థలాల్లో అక్రమంగా తవ్విన ఎర్రమట్టి తవ్వకాల ను మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ.వెంకటేష్ వివరించడం జరిగింది. సోమవారం ఆయన చాంబర్‌లో జర్నలిస్టులు కలసి జర్నలిస్టులకు సహకరించాలని కోరడం జరిగింది. జర్నలిస్టులకు ఎప్పుడు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అలాగే జర్నలిస్టులు చేసే పోరాటాలకు తమ మద్దతు ఎప్పుడు ఉంటుందని తెలిపారు. టీజీ వెంకటేష్‌ని కలిసిన వారిలో సిటికేబుల్ జనరల్ మేనేజర్ మహేష్, ఐజేయూ జాతీయ సమితి సభ్యులు కొండప్ప, నాగరాజు, టీవీ 9 స్టాఫ్ రిపోర్టర్ నాగిరెడ్డి, ఏపీయూడబ్ల్యూజే జిల్లా గౌరవ సలహాదారులు కృష్ణా రెడ్డి, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఈ.ఎన్.రాజు, శ్రీనివాస్ గౌడ్, సీనియర్ జర్నలిస్టు శ్రీకాంత్, సత్యనారాయణ గుప్తా, హరినాథ్ రెడ్డి, పుల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

అక్రిడిటేషన్‌లు రెన్యువల్ చేయాలి



విశాలాంధ్ర - బ్యూరో, కర్నూలు : పాత అక్రిడిటేషన్ కార్డులు మార్చి 31వ తేదీతో గడువు ముగిశాయని కొత్త కార్డులు ఇచ్చేందుకు ఇంకా సమయం పట్టే అవకాశాలు ఉండే అవకాశం ఉండడం తో అంత వరకు పాత కార్డులను రెన్యువల్ చేయాలని ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) డిమాండ్ చేసింది. ఈ మేరకు ఐజేయూ జాతీయ సమితి సభ్యులు కొండప్ప, కే.నాగరాజు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఈ.ఎన్.రాజు,కే.శ్రీనివాస్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు చిరంజీవిల ఆధ్వర్యంలో డీఆర్వో నాగేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మార్చి 31కిపాత అక్రిడిటేషన్ గడువు ముగిసింది అని, కానీ ఇంత వరకు కొత్త కార్డులు ఇస్తామని కానీ, పాతవి రెన్యువల్ చేస్తామని గానీ ప్రభుత్వం నుంచి స్పష్టత లేదని అన్నారు. అక్రిడిటేషన్‌ల కోసం కొత్త జీఓ మాత్రం ఇచ్చారన్నారు. కానీ ఇంతవరకు ప్రక్రియ ప్రారంభించలేదన్నారు. దీంతో మండల రిపోర్టర్స్ వార్తలు సేకరించి నియోజకవర్గ కేంద్రాలకు వెళ్లి ప్రతి రోజు వార్తలు ఇవ్వాలి అంటే కష్టంగా మారిందన్నారు. కనుక రిపోర్టర్స్ బాధలు అర్థం చేసుకొని కొత్త అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చే వరకు పాత కార్డులను రెన్యువల్ చేయాలని కోరారు. దీనిపై స్పందించిన డీఆర్వో కలెక్టర్ నేడు వస్తారని, ఈ విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లి కొత్త కార్డ్స్ ఇచ్చేవరకు పాత కార్డ్స్ రెన్యువల్ చేయించేందుకు, సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తా అని చెప్పారు. డీఆర్వోను కలిసిన వారిలో జిల్లా కోశాధికారి అంజి, వీడియో జర్నలిస్టులు నాగేష్, చంద్ర శేఖర్ తదితరులు ఉన్నారు.

ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలి



విశాలాంధ్ర - కోసిగి : వైసీపీ ప్రభుత్వంలో మండలంలో ఉన్న నిరుపేద కుటుంబాలకు జగనన్న ప్రభుత్వం ఇళ్ళ స్థలాలు కేటాయించినప్పటికీ ఇంతవరకు పూర్తిస్థాయిలో ఇలా నిర్మాణాలు చేపట్టలేదని, వెంటనే ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని కోరుతూ సోమవారం సీపీఐ అనుబంధ సంస్థ అయిన రైతు సంఘం, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలతో కలిసి సచివాలయ ఉద్యోగస్తులకు వినతిపత్రం అందజేశారు. రైతు సంఘం తాలూకా అధ్యక్షులు గోపాల్, ఏఐఎస్ఎఫ్ తాలూకా అధ్యక్షులు వీరేష్‌లు మాట్లాడుతూ వైఎస్సార్సీపీ ప్రభుత్వం కొన్ని వేల మందికి ఇంటి స్థలాలు ఇచ్చిన, ఆ స్థలాలు కాస్త కంపచెట్లు పెరిగి అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుగా మారాయన్నారు. ఇంటి నిర్మాణం పూర్తిచేసి బాధితులకు తాళాల తో సహా ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెప్తున్నాప్పటికీ ఎక్కడ కూడా ఒక్క ఇల్లు సరిగా నిర్మాణము పూర్తి కావడం లేదన్నారు.మండలంలో మాత్రం పనులు చాలా నత్త నడకన సాగుతున్నాయన్నారు. కాంట్రాక్టర్లు మాత్రం కేవలం పునాది స్థానంలో మూడు ఇంచుల పిల్లర్లు వేసి చేతులు దులుపుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటి యజమానులకు సమాచారం ఇవ్వకుండా ఇష్టానుసారంగా పనులు నిర్వహిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇనుము, సిమెంటు, ఇసుక, మొదలుకొని ఐదు లక్షల రూపాయలు అదనంగా ఇల్లు నిర్మించడానికి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని రెండవ సచివాలయం ఉద్యోగస్తులకు అందజేశారు. లేనియెడల పేద ప్రజలకు గృహాలు నిర్మించే వరకు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు సిద్ధప్ప, రమేష్, స్వామిధాసు నరసింహులు ఏఐఎస్ఎఫ్ నాయకులు హనుమంతు, అశోక్, మనోజ్, భీమేష్, తదితరులు పాల్గొన్నారు.

హమాలీ కార్మికులకు డబ్బులు ఇవ్వండి

విశాలాంధ్ర - కోడుమూరు : ప్రభుత్వ చౌక దుకాణాల డీలర్లకు గత రెండు నెలలుగా రేషన్ బియ్యం దింపిన కూలీ డబ్బులను పట్టణంలోని హమాలీ కార్మికులకు అందించే విధంగా సివిల్ సప్లై కార్పొరేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఏఐటియుసి తాలూకా కార్యదర్శి బి రాజు డిమాండ్ చేశారు.హమాలి కార్మికుల సమస్యలపై ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి బి రాజు,పట్టణ కార్యదర్శి ఏ రాముడుల నేతృత్వంలో సోమవారం స్థానిక కోడుమూరు తహసిల్దార్ శేషఫణికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ పట్టణంలో ప్రతినెల రేషన్ డీలర్లకు వచ్చిన బియ్యాన్ని దింపుతున్న హమాలీల కూలీ డబ్బుల సమస్య సివిల్ సప్లై శాఖ దృష్టికి తీసుకెళ్లి డబ్బులు ఇప్పించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రేషన్ బియ్యం డీలర్ల దుకాణాలకు చేర్చే విధానంలో హమాలీ ఎత్తడం,దించడం కూలీ డబ్బులను డీలర్లు కాకుండా సివిల్ సప్లై వారే భరించే విధంగా తాత్కాలిక ఉత్తర్వులు జారీ చేసిన కారణంగా గత రెండు నెలలుగా ఎటువంటి డబ్బులు తీసుకోకుండా హమాలీలు బియ్యం దింపడం జరుగుతుందన్నారు. పట్టణంలో దాదాపు 100మంది హమాలీ కార్మికులు ఉదయం నుంచి సాయంత్రం వరకు పనిచేస్తున్నా రని, పనులు చాలా తక్కువగా ఉన్నాయని, వారి జీవనం కొనసాగించేందుకు ఇబ్బందులు పడుతున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు.మండల తహసిల్దార్ శేషఫణి మాట్లాడుతూ డీలర్ల రేషన్ బియ్యాన్ని దింపిన కూలి డబ్బులు విషయంపై ప్రభుత్వానికి నివేదికలు పంపిస్తామని, సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ కార్మికుల సంఘం నాయకులు బాలరాజు,శివుడు తదితరులు పాల్గొన్నారు.

ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పీఈటి పోస్టులు భర్తీ చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : రాష్ట్రవ్యాప్తంగా మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పీఈటీ పోస్టులు భర్తీ చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో కర్నూలు కలెక్టర్ కార్యాలయం ముందు వినూత్న రీతిలో రోడ్డుపై చదువుతూ ప్లే కార్డ్స్ ప్రదర్శిస్తూ నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి నగర కార్యదర్శి బీసన్న అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కె. శ్రీనివాసులు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుండి డీఎస్సీ నోటిఫికేషన్ లేకపోవడంతో బీఈడీ ,టిటిసి పూర్తిచేసిన లక్షలాది మంది నిరుద్యోగులు వైసీపీ ప్రభుత్వం మీద ఎన్నో ఆశలతో కుటుంబాలకు దూరంగా చిన్నచిన్న రూముల్లో ఒక పూట తిని తినక డీఎస్సీ నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తూ న్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ వాగ్దానాన్ని గాలికి వదిలేసి నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆయన మండిపడ్డారు. 2018లో అతి తక్కువ మార్కులతో డిఎస్సి సాధించలేని అభ్యర్థులు జగనన్న ప్రభుత్వంలోనైనా డీఎస్సీ పోస్ట్ కొట్టాలని వేల కళ్ళతో ఎదురుచూస్తూ ఉంటే జగన్ ప్రభుత్వం మాత్రం కాకి లెక్కలు చెప్పడం తప్ప ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయలేదన్నారు. .రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఖాళీల పైన స్పష్టత ఇవ్వకుండా నిరుద్యోగుల మోసం చేస్తుందని వారు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బాబయ్య ,నగర నాయకులు సూరి,హుస్సేన్,డి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి మహేష్ ,ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శరత్ కుమార్ ,నగరనాయకులు శ్రీనివాసులు ,నిరుద్యోగులు నారాయణ ,రాజన, పెద్దయ్య చంద్రశేఖర్, చెంచన్న ,రాజశేఖర్ పాల్గొన్నారు.

ఆయాలను కార్మికులుగా గుర్తించాలి



విశాలాంధ్ర - కర్నూలు : ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసేటువంటి ఆయాలను కార్మికులుగా గుర్తించాలని, పారిశుద్ధ కార్మికులకు ఇవ్వాల్సినటువంటి జీవో నెంబర్ 108 ప్రకారం 11,500 జీతం చెల్లించాలని గుర్తింపు కార్డులు ఇవ్వాలని పిఎఫ్,ఎస్ఐ సౌకర్యం కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్. మునెప్ప డిమాండ్ చేశారు. సోమవారం కర్నూలు కలెక్టర్ కార్యాలయం ముందు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మునెప్ప హాజరై ప్రసంగిస్తూ ప్రభుత్వ పాఠశాల పాఠశాల ఆవరణంలో శానిటేషన్ మరుగుదొడ్ల శుభ్రం చేసేటటువంటి స్కూల్ ఆయాలకు కేవలం 6000రూపాయలు మాత్రమే జీతం చెల్లిస్తున్నారని వీరిని పారిశుద్ధ కార్మికులుగా గుర్తించి కార్మిక చట్టాల ప్రకారం కనీస వేతనం 26,000 చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.జి చంద్రశేఖర్ మాట్లాడుతూ గతంలో పని చేసిన 20 నెలల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని మరియు అమ్మవడి డబ్బులు నుండి కాకుండా ప్రత్యేకంగా నిధులు కేటాయించి ప్రతి నెల కార్మికులకు జీతాలు చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మావతి,అనిత జ్యోతి, నిర్మల, ముని చంద్రమ్మ తదితరులు నాయకత్వం వహించారు.

మోటారు సైకిల్‌ను ఆటో ఢీ కొని వ్యక్తి మృతి



విశాలాంధ్ర - సీ. బెళగల్ : ఐదు నిమిషాల టైం లో ఇల్లు చేరుతామనుకునేలోపే ఒక వ్యక్తిని మృత్యువు కబళించిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. సి బెళగల్ గ్రామానికి చెందిన నాయక్ టైలర్ అలీ భాష(48) భార్య తన మనవనితో కలిసి ఆదివారం పని నిమిత్తం కర్నూలుకు వెళ్లారు. అక్కడ పని చూసుకుని సోమవారం ఉదయం కర్నూలు నుండి సొంత గ్రామమైన సి బెల్లగల్ కుబయలుదేరాడు. అయితే 5 నిమిషాల్లోపు ఇల్లు చేరుతామని సమయంలోనే సిబెళగల్ నుండి వస్తున్న ఆటో హెచ్ పి పెట్రోలు బంకు సమీపంలో ద్విచక్ర వాహనంపై భార్య మనవనితో కలిసి వస్తుంటే ఆటో ఢీకొట్టడం జరిగింది. ఆటో ఢీ కొట్టిన వెంటనే నాయక్ ఆలీభాష అక్కడికక్కడే మృతి చెందాడు. భార్యకు మరియు మనవడికి కొంతమేర దెబ్బలు తగిలాయి అయితే వారిని ఆసుపత్రికి తరలించారు. ఆలీ భాష మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న సి.బెళగల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కోడుమూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన ఆలీ భాషాకు భార్య ముగ్గురు సంతానం. ఆలీ భాష సి బెళగల్‌లోనే టైలర్ పని చేస్తూ జీవనం సాగించేవాడని తెలిపారు.

పాఠశాల పై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : పట్టణంలో ఉన్న మాచని సోమప్ప ఇంగ్లీష్ మీడియం ప్రైవేట్ స్కూల్ 2023విద్యాసంవత్సరం ప్రారంభం కాకముందే అక్రమ అడ్మిషన్లు నిర్వహిస్తుందని తక్షణమే ఆస్కూల్ గుర్తింపు రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి విజేంద్ర, తాలూకా అధ్యక్షుడు మునిస్వామి, సహాయ కార్యదర్శి మల్లికార్జున ఒక ప్రకటనలో తెలిపారు.

'పది' విద్యార్థులకు తప్పని కష్టాలు

విశాలాంధ్ర - హెళగుంద : జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఏ సెంటర్, బి.సెంటర్లో అలాగే కన్నడ మెయిన్ ప్రాథమిక పాఠశాల సెంటర్ కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో సోమవారం పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఏ సెంటర్లో 156 మంది విద్యార్థులకు గాను 154 మంది విద్యార్థులు హాజరయ్యారని చీఫ్ ఆఫీసర్ కరీ బసప్ప తెలిపారు. బి సెంటర్లో 165మంది విద్యార్థులకు గాను ముగ్గురు హాజరు కావడంతో 162మంది హాజరయ్యారని చీఫ్ ఆఫీసర్ రమణయ్య తెలిపారు. కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో 140మంది పరీక్షలు రాయాల్సి ఉండగా కేవలం ఒక్క విద్యార్థి మాత్రమే పరీక్షకు హాజరు కాలేదని చీఫ్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ తెలిపారు .కన్నడ మెయిన్ పాఠశాల సెంటర్లో 109 మంది విద్యార్థులకు గాను 107మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని పరీక్షల చీఫ్ డాక్టర్ హుస్సేన్ తెలిపారు. సమయానికి బస్సులు లేక పెద్దగోని హాల్,హెబ్బటం ,సుదువాయి ,గజ్జిహల్లి ,కస్తూరుబా గాంధీ పాఠశాల విద్యార్థులు ఆటోలు అద్దెకు తీసుకొని పరీక్షలకు హాజరయ్యారు. పదో తరగతి విద్యార్థులకు సరైన వసతులు బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బంది పడ్డారు.

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్, కర్నూలు
డిస్ప్యూట్ నెంబరు....185/2022
మెస్సర్స్ శ్రీరామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆదోని బ్రాంచి ...డిస్ప్యూటెంట్
వర్సెస్
T. Rama krishna Reddy మరియు 3 ఇతరులు ...ఆపొనెంట్స్
అపోనెంట్స్ 1నుండి 1గురికి నోటీసులు
1.T. Rama krishna Reddy s/o T. Lakshmi Reddy,H.NO 49/50A/46/A1 madduru nagar, kurnool
...అపొనెంట్స్
డిస్ప్యూట్ బాకీ మొత్తం రూ. 77,300 రాబట్టుకొనుటకు గాను మీపైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1వ అపోనెంట్స్ అయిన మీరు 18/4/23వ తేది రోజున ఉదయం 11.00 గంటలకు మీరు కాని మీ తరపు న్యాయవాది ద్వారా కానీ హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసుమీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
వాయిదా...18/4/2023
బై అర్డర్ ఆఫ్ ది డిప్యూటీ రిజిస్టర్ ఆఫ్ చిట్స్/అర్బిట్రేటర్, కర్నూలు

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్, కర్నూలు
డిస్ప్యూట్ నెంబరు....84/2022
మెస్సర్స్ శ్రీరామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్,ఆదోని బ్రాంచి ...డిస్ప్యూటెంట్
వర్సెస్
G. Zeenam Banu మరియు 4 ఇతరులు ...ఆపొనెంట్స్
అపోనెంట్స్ 1నుండి 3గురికి నోటీసులు
1.G. Zeenam Banu w/o B.Mahammad Ali HNo : 12/353/1, Moulana Majid street, Adoni
2. -
3.P. suguna w/o P.sreedhar kumar HNo : M14423, APHB colony, kurnool Dist
...అపొనెంట్స్
డిస్ప్యూట్ బాకీ మొత్తం రూ. 30,400/- రాబట్టుకొనుటకు గాను మీపైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1 మరియు 3వ అపోనెంట్స్ అయిన మీరు 18/4/2023వ తేది రోజున ఉదయం 11.00 గంటలకు మీరు కాని మీ తరపు న్యాయవాది ద్వారా కానీ హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
వాయిదా...18/4/2023
బై అర్డర్ ఆఫ్ ది డిప్యూటీ రిజిస్టర్ ఆఫ్ చిట్స్/అర్బిట్రేటర్, కర్నూలు

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్, కర్నూలు
డిస్ప్యూట్ నెంబరు....190/2022
మెస్సర్స్ శ్రీరామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఆదోని బ్రాంచి ...డిస్ప్యూటెంట్
వర్సెస్
B.V Ramana Reddy మరియు 1 ఇతరులు ...ఆపొనెంట్స్
అపోనెంట్స్ 1నుండి 2గురికి నోటీసులు
1.B.V Ramana Reddy s/o Y. Madhu sudhan Reddy plate No:302, Pric majil Apartment, Near vvs Function, parta saradhi nagar, B. Camp, kurnool
2. P.Prasad Rao s/o P. Nagendra Rao, Technical Asst c/o Asst Director or sericultura peapuly (M) kurnool (Dist)
...అపొనెంట్స్
డిస్ప్యూట్ బాకీ మొత్తం రూ. 1,26,549/- రాబట్టుకొనుటకు గాను మీపైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1నుండి 2వ అపోనెంట్స్ అయిన మీరు 18/4/2203వ తేది రోజున ఉదయం 11.00 గంటలకు మీరు కాని మీ తరపు న్యాయవాది ద్వారా కానీ హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
వాయిదా...18/4/2023
బై అర్డర్ ఆఫ్ ది డిప్యూటీ రిజిస్టర్ ఆఫ్ చిట్స్/అర్బిట్రేటర్, కర్నూలు

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్, కర్నూలు
డిస్ప్యూట్ నెంబరు....35/2019
మెస్సర్స్ శ్రీరామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆదోని బ్రాంచి ...డిస్ప్యూటెంట్
వర్సెస్
Y.Chandra sekhar మరియు 2 ఇతరులు ...ఆపొనెంట్స్
అపోనెంట్స్ 1నుండి 2గురికి నోటీసులు
1.Y.Chandra sekhar s/o Y. Eranna Raj ,HNo 15/1751, Victoria peta, Adoni,
2. S.D Giri s/o S. Thirumala Rao, Sri Raghu prema Theerthara Agencies, opp csi church Y.M.C School road, Adoni
...అపొనెంట్స్
డిస్ప్యూట్ బాకీ మొత్తం రూ. 1,56,720/- రాబట్టుకొనుటకు గాను మీపైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1నుండి 2వ అపోనెంట్స్ అయిన మీరు 18/4/2203వ తేది రోజున ఉదయం 11.00 గంటలకు మీరు కాని మీ తరపు న్యాయవాది ద్వారా కానీ హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
వాయిదా...18/4/2023
బై అర్డర్ ఆఫ్ ది డిప్యూటీ రిజిస్టర్ ఆఫ్ చిట్స్/అర్బిట్రేటర్, కర్నూలు

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్, కర్నూలు
డిస్ప్యూట్ నెంబరు....116/2021
మెస్సర్స్ శ్రీరామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్,ఆదోని బ్రాంచి ...డిస్ప్యూటెంట్
వర్సెస్
M. Mansoor Ali మరియు 3 ఇతరులు ...ఆపొనెంట్స్
అపోనెంట్స్ 3కు నోటీసులు
1. -
2. -
3.B. Bangaraiah s/o B. Basanna HNo 2/51 Ganekal (V) Adoni,
...అపొనెంట్స్
డిస్ప్యూట్ బాకీ మొత్తం రూ. 83,937/- రాబట్టుకొనుటకు గాను మీపైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 3వ అపోనెంట్స్ అయిన మీరు 18/4/23వ తేది రోజున ఉదయం 11.00 గంటలకు మీరు కాని మీ తరపు న్యాయవాది ద్వారా కానీ హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
వాయిదా...18/4/2023
బై అర్డర్ ఆఫ్ ది డిప్యూటీ రిజిస్టర్ ఆఫ్ చిట్స్/అర్బిట్రేటర్, కర్నూలు

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్, కర్నూలు
డిస్ప్యూట్ నెంబరు....296/2021
మెస్సర్స్ శ్రీరామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆదోని బ్రాంచి ...డిస్ప్యూటెంట్
వర్సెస్
M. Sanjeeva Reddy మరియు 5 ఇతరులు ...ఆపొనెంట్స్
అపోనెంట్స్ 1నుండి 6గురికి నోటీసులు
1.M. Sanjeeva Reddy s/o M. Adinarayana Reddy HNo 96/1, Vidhydhari E.M. School, Bathala palli(M) Anantha pur Dist
2. C. obi Reddy s/o obi Reddy, s.a Teacher.Mpp School Juarapuram (v), Bathala palli(M) Anantha pur Dist
3.P. Chiranjeevi s/o P.Appaswamy HNo : 7/741 Dharmavaram Road, Bathala palli(M) Anantha pur Dist
4. M. Anantha Reddy s/o M. Adinarayana Reddy wardan, District Jail, Anantha pur Dist
5. P.Prasanna s/0 p.SubbaRayudu HNo 2/741, Dharmavaram Road, Bathala palli(M) Anantha pur Dist
6.M. Harinatha Reddy s/o M. Adinarayana Reddy Fireman APSDR Firesarvice Dep, Penukonda (M) Ananthapur
...అపొనెంట్స్
డిస్ప్యూట్ బాకీ మొత్తం రూ. 17,66,631/- రాబట్టుకొనుటకు గాను మీపైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1నుంచి 6వ అపోనెంట్స్ అయిన మీరు 18/4/2023వ తేది రోజున ఉదయం 11.00 గంటలకు మీరు కాని మీ తరపు న్యాయవాది ద్వారా కానీ హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
వాయిదా...18/4/2023
బై అర్డర్ ఆఫ్ ది డిప్యూటీ రిజిస్టర్ ఆఫ్ చిట్స్/అర్బిట్రేటర్, కర్నూలు

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ర్బిట్రేటర్,కర్నూలు
డిస్ప్యూట్ నెంబరు....109/2014
మెస్సర్స్ శ్రీరామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆదోని బ్రాంచి ...డిస్ప్యూటెంట్
వర్సెస్
P.Nagaraj మరియు 3 ఇతరులు ...ఆపొనెంట్స్
అపోనెంట్స్ 1 నుండి 04 గురికి నోటీసులు
1. P.Nagaraj s/o p. c Hanumatappa HN0 ; 21/416, M.M colony. Adoni
2.R. Rajasekhar s/o R. Ramamurthy HNo 22/190 karvan peta, Adoni
3.B. Raghavaih s/o B.varadarajaih HNo 22/190 karvan peta,Adoni
4.E. Venkateshwarlu s/o E.Eranna Record Asst APSPDCL. Alur, Road Adoni
...అపొనెంట్స్
డిస్ప్యూట్ బాకీ మొత్తం రూ. 1,21,027/- రాబట్టుకొనుటకు గాను మీపైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1నుండి 04వ అపోనెంట్స్ అయిన మీరు 18/4/2023వ తేది రోజున ఉదయం 11.00 గంటలకు మీరు కాని మీ తరపు న్యాయవాది ద్వారా కానీ హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
వాయిదా... 18/4/2023
బై అర్డర్ ఆఫ్ ది డిప్యూటీ రిజిస్టర్ ఆఫ్ చిట్స్/అర్బిట్రేటర్, కర్నూలు

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్, కర్నూలు
డిస్ప్యూట్ నెంబరు....75/2015
మెస్సర్స్ శ్రీరామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆదోని బ్రాంచి ...డిస్ప్యూటెంట్
వర్సెస్
B.Naga maddilety మరియు 3 ఇతరులు ...ఆపొనెంట్స్
అపోనెంట్స్ 1నుండి 04 గురికి నోటీసులు
1.B.Naga maddilety s/o Nagesh HN0 ; 305/618, T.G.L colony. Adoni
2. J. Venkateshwarlu s/o J.vengaiah HNo 6/444 shanthi nagar, Guntakal,
3.Y.L Raghavedra s/o Y.c sunkanna Track man tv Engineering Department, S.C Railways, Dhone
4.K. Ramu s/o k. Tippaswamy HNo 20/196/3 Ganga nagar, Guntakal,
...అపొనెంట్స్
డిస్ప్యూట్ బాకీ మొత్తం రూ. 90,840/- రాబట్టుకొనుటకు గాను మీపైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1 నుండి 04వ అపోనెంట్స్ అయిన మీరు 18/4/23వ తేది రోజున ఉదయం 11.00 గంటలకు మీరు కాని మీ తరపు న్యాయవాది ద్వారా కానీ హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
వాయిదా...18/4/2023
బై అర్డర్ ఆఫ్ ది డిప్యూటీ రిజిస్టర్ ఆఫ్ చిట్స్/అర్బిట్రేటర్, కర్నూలు

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్, కర్నూలు
డిస్ప్యూట్ నెంబరు....85/2022
మెస్సర్స్ శ్రీరామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆదోని బ్రాంచి ...డిస్ప్యూటెంట్
వర్సెస్
K. M.Ayyanna setti మరియు 3 ఇతరులు ...ఆపొనెంట్స్
అపోనెంట్స్ 1నుండి 4గురికి నోటీసులు
1.K. M.Ayyanna setti s/o K. M. Adinarayana setti, HNo 2/2, Kotekar (v),Yammiganur (M)
2. K. G.Mohan Rao s/o K. G. Eranna , HNo 2/2, Lakshmi peta,Yammiganur (M)
3.M. Marenna s/o M. Thimmanna, HNo 1/68, kambazanal (v),Pedda kadubur (M), Kurnool Dist
4. B. Ranganna s/o B. Anjinaiah, HNo 2/143 Near B.C Colony, Kadivella (v), Adoni
...అపొనెంట్స్
డిస్ప్యూట్ బాకీ మొత్తం రూ. 2,05,330/- రాబట్టుకొనుటకు గాను మీపైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1నుంచి 4వ అపోనెంట్స్ అయిన మీరు 18/4/2023వ తేది రోజున ఉదయం 11.00 గంటలకు మీరు కాని మీ తరపు న్యాయవాది ద్వారా కానీ హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
వాయిదా... 18/4/2023
బై అర్డర్ ఆఫ్ ది డిప్యూటీ రిజిస్టర్ ఆఫ్ చిట్స్/అర్బిట్రేటర్, కర్నూలు

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్, కర్నూలు
డిస్ప్యూట్ నెంబరు....82/2022
మెస్సర్స్ శ్రీరామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆదోని బ్రాంచి ...డిస్ప్యూటెంట్
వర్సెస్
K. Narasimha Rao మరియు 3 ఇతరులు ...ఆపొనెంట్స్
అపోనెంట్స్ 1నుండి 4గురికి నోటీసులు
1.K. Narasimha Rao s/o K. Krishna Rao,HNo 2/18, Karivena (v),Atmakur M) Kurnool Dist
2. D.p Soma Sekhar s/o D.p Chennaiah, Kishan singh street, Atmakur (M) Kurnool Dist
3.T. Chinna Linganna s/o T. Sree Ramulu, Field Asst,o/o Asst Director of sericulture Atmakur (M) Kurnool Dist
4. G. Rasool Basha s/o G. Chand Basha, S.G Teachar, Mpp School Rama Samdram (V) Jupadu Banglow, Kurnool Dist
...అపొనెంట్స్
డిస్ప్యూట్ బాకీ మొత్తం రూ. 2,42,200/- రాబట్టుకొనుటకు గాను మీపైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1నుంచి 4వ అపోనెంట్స్ అయిన మీరు 18/4/2023వ తేది రోజున ఉదయం 11.00 గంటలకు మీరు కాని మీ తరపు న్యాయవాది ద్వారా కానీ హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
వాయిదా...18/4/2023
బై అర్డర్ ఆఫ్ ది డిప్యూటీ రిజిస్టర్ ఆఫ్ చిట్స్/అర్బిట్రేటర్, కర్నూలు

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్, కర్నూలు
డిస్ప్యూట్ నెంబరు....65/2015
మెస్సర్స్ శ్రీరామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఆదోని బ్రాంచి ...డిస్ప్యూటెంట్
వర్సెస్
S. kaleemullah మరియు 4 ఇతరులు ...ఆపొనెంట్స్
అపోనెంట్స్ 1నుండి 5గురికి నోటీసులు
1.S. kaleemullah s/o Y. Ameeruallah, HNo : 1/25, Darga street, Gargeyapuram (v),kurnool Dist
2. P. Chamsur khan s/o P. Kama saheb, S.G Teacher HNo:10/113 kontha peta, Nandi kotkur(M) kurnool (Dist)
3.Sathyanarayana s/o Laxman HNo : 5/41/14A, Adarsha colony, kurnool
4. K. Ravindra naik, s/o K.Mantra naik m.p.H.A(M) Bethamcherla (M), kurnool (Dist)
5.G.C Yellaiah s/o .G.C sunkanna HNo : 5/52,Near Bementary School, Gargeyapuram, kurnool
...అపొనెంట్స్
డిస్ప్యూట్ బాకీ మొత్తం రూ. 3,52,976/- రాబట్టుకొనుటకు గాను మీపైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1నుంచి 5వ అపోనెంట్స్ అయిన మీరు 18/4/2023వ తేది రోజున ఉదయం 11.00 గంటలకు మీరు కాని మీ తరపు న్యాయవాది ద్వారా కానీ హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
వాయిదా...18/4/2023
బై అర్డర్ ఆఫ్ ది డిప్యూటీ రిజిస్టర్ ఆఫ్ చిట్స్/అర్బిట్రేటర్, కర్నూలు